కర్నూలు । నంద్యాల
వార్త
6 మే , 2024 సోమవారం పేజీలు 4

# పరిశ్రమలు తీసుకువచ్చి.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా



**కర్నూలు న్యూసిటీ, మే 5, ప్రభాతవార్త:** కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలో వున్న స్విమ్మింగ్‌పూల్, బి క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులను ఆయన కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని టీజీ భరత్ కోరారు. 40 సంవత్సరాలుగా నిస్వార్థంగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. కుల మతాలకు అతీతంగా ప్రజలకు మంచిచేశామ న్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉండి ప్రోత్సాహం అందించామన్నారు. అధికారంలో వుంటే కర్నూలును ఎక్కువ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పారిశ్రామిక వేత్తగా తనకున్న అనుభవంతో తప్పకుండా కంపెనీలు తీసుకువస్తానని పేర్కొన్నారు. ఈప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కర్నూలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో చూసి 6 గ్యారెంటీలు తీసుకువచ్చినట్లు చెప్పారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్ళల్లో వీటన్నింటిని పూర్తిచేస్తానని హామి ఇచ్చారు. ప్రజలు తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈసందర్భంగా క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీబాల్, అడి క్రీడాకారులను ఆయన ఉత్సాహపరిచారు.

## 6,7,8వ తేదీల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను.. సద్వినియోగం చేసుకోవాలి

**- సబ్ కలెక్టర్ ఎన్నికల అధికారి శివనారాయణశర్మ**

**ఆదోని,మే 5,ప్రభాతవార్త** ఈ నెల 6,7,8వ తేదీల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారిఇ శివనారాయణశర్మ తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూ మెమోరియల్ స్కూల్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు,ఓపిఓలు,మైక్రో అబ్జర్వర్లు తదితర దరఖాస్తు చేసుకున్న వారందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే ట్రైనింగ్ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. అత్యవసర సేవలు,ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఎక్కడైతే పనిచేస్తూ ఫాం-12డి ఇచ్చిన రిటర్నింగ్ అధికారి ప్రాంతంలోనే పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్/సిఆర్ శేషయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భాజపాతోనే.. దేశం ప్రశాంతం..!

- కేంద్రంలో బీజేపి వస్తేనే దేశ ప్రగతి సాధ్యం..
- కాంగ్రెస్ పార్టీవి కల్లిబొల్లి మాటలు.. దేశంలో కాంగ్రీ కనుమరుగు..
- ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మాఫీయాకు చరమగీతం..
- ఆదోనిలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటన..

**కోసిగి, మే 5, ప్రభాతవార్త :** దేశ ప్రధాన మంత్రి హయాంలో దేశం సుభిక్షంగా ఉందనా న్నరు.. ముఖ్యంగా ఏపికి ఎంతో సాయం అందించామనని, వేల కొలది నిధులను అందించామనా న్నరు.. కానీ జగన్‌మోహన్‌రెడ్డి వాటిని స్వాహా చేసిందన్నారు.. దేశంలోని పేదలందరికి ఇల్లు మంజూరు చేసిన ఘనత బీజేపిదేనన్నారు.. అయితే ఏపిలో జగన్ పేదవారి సంక్షేమాన్ని పక్కకు పెట్టి పాలన కొనసాగించాడన్నారు.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి వ్యక్తికి మంచినీరు అందించే దిశగా ఏపికి రూ.14500 కోట్లతో ఇంటింటికి మంచినీరు అందించేందుకు నిధులు పంపిస్తే ఆయన కేవలం వేయి కోట్ల్లను మాత్రమే వినియోగించుకున్నా రనా న్నరు.. ఏపి తిరిగి అభివృద్ధి పరిచే విధంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నామని, రానున్న ఎని న్నకల్లో ఏపిలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అవుతాడని, ఆదోనిలో పార్థసారధి ఎంఎల్‌ఏగా గెలిపించే బాధ్యత మీదేననా న్నరు..2027లోపు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా మారిబోతుందని తెలిపారు..ఇక కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, రానున్న ఎని న్నకల్లో దేశంలో కాంగ్రెస్‌పార్టీ కనుమరుగవుతోందని, బీజేపిని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు..జగన్ ఏపిని ఎంతో వెనక్కి తీసుకెళ్లాడని, అయితే బిజేపి ఏపిని అని న్న రంగాల్లో ముందుకు తీసుకెళ్లి అందరికి ఉద్యోగాలు కల్పించి ఏపిని దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఉంచుతామన్నారు..అనంతరం ప్రజలకు అభివాదం చేస్తు ప్రసంగం ముగించారు.. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు తెదేపా, బిజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



**భారతదేశం శత్రు దేశాల నుంచి రక్షించి దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే మరోసారి భారతీయ జనతా పార్టీ(బీజేపి) రావాలని, ముఖ్యంగా కేంద్రంలో బీజేపి వస్తేనే దేశ ప్రగతి సాధ్యమవుతోందని, కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.. ఆదివారం ఆయన కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గంలోని ఆదోని పట్టణంలో బీజేపి అభ్యర్థి పార్థసారధి తరుపున పర్యటించారు..ఆర్ట్స్ కాలేజి నుంచి భీమస్ వరకు రక్షణశాఖ మంత్రి రోడ్ షసో నిర్వహించారు..భీమస్ సర్కిల్‌లో ప్రచార వాహనంలో నుండి మాట్లాడారు..ముందుగా ఆయన ప్రారంభంలో కాస్తా తెలుగులో మాట్లాడడంతో అభిమానులు కేరింతలు కొట్టారు.. దేశంలో ఎంపీ, ఎంఎల్ఏ ఎన్నికలు ఒకేసారి రావాలని కోరారు.. ఒకే ఎన్నిక జమిలి విధానం ఉంటుందన్నారు..ఒకప్పుడు గొప్పగా ఉన్న ఏపి దక్షణ భారతదేశంలోనే సంపన్నంగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో పేద ఆంధ్రప్రదేశంగా మారిందన్నారు..మద్యం మాఫీయా, ఇసుక మాఫీయ, ప్రజలకు అనుకూలంగా ఉంటున్న పాలన లేదు.. జగన్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు..**

## పార్థసారథి కారుపై పండ్ల కవర్.. విసిరిన ఆకతాయి

**- ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థికి తప్పిన పెను ప్రమాదం**

**ఆదోని,మే 5,ప్రభాతవార్త :** ఆదోనిలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సభ ముగించుకుని తిరిగి వెళ్లే సమయంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథికి పెను ప్రమాదం తప్పింది. పార్థసారథి కారుపై కార్యకర్తలకు అభివాదం చేస్తుండగా ఎవరో ఆకతాయి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి వాహనంపై పండ్లు ఉన్న కవర్ వేశారు. అసలు ఈ కవర్‌ను ఎందుకు వేశారు..ఎవరైనా వేయించారా..?లేక అనుకోకుండ వేశారా..?లేక కావాలనే వేశారా..?అనే పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఏదిఏమైనా ఎమ్మెల్యే అభ్యర్థికి పెను ప్రమాదం తప్పింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఎన్నికల మహా సంగ్రామానికి.. మరో 'వారం' రోజులే..!

**- అభ్యర్థులకు దగ్గర పడుతున్న డెడ్‌లైన్..**
**- గెలుపే లక్ష్యంగా చక్రం తిప్పుతున్న ప్రధాన పార్టీల నాయకులు..**

**అసెంబ్లీ ఎన్నికల మహా సంగ్రామానికి డెడ్లైన దగ్గర పడుతోంది. మరో వారం రోజుల్లో ఈ ఓట్ల కురుక్షేత్రం ప్రారంభం కానుంది..ఎన్నికల్లో భాగంగా పోలింగ్ తేది దగ్గర పడుతున్న కొద్ది పార్టీలన్నీ తమ వ్యూహాలకు మరింత పదును పెడుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. రోజు రోజుకు ఈ ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తుండగా ఇక ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తున్నందున ప్రస్తుత వ్యూహాన్ని పక్కన పెట్టి సరికొత్త వ్యూహాలకు రూపకల్పన చేస్తున్నారు..ఇప్పటి వరకు బహిరంగ ప్రచారం ముమ్మరంగా సాగగా, ఇక నుంచి ఇంటింటా ప్రచారంతో పాటు కుల, యువజన సంఘాలను కొంత ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులను తమ ఆధీనంలోకి తీసు'కొని' మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు..అయితే ఎన్నికల పోలింగ్‌కు ఏడు రోజులు గడువు ఉండగా, ఈ ఐదు రోజులు పాటు ప్రచారం చేస్తూనే చివరి రెండు రోజుల్లో మాత్రం ఇక పక్కా ప్రణాళికను అమలు చేయనున్నారు..**

**కోసిగి, మే 5, ప్రభాతవార్త** నియోజకవర్గంలో వైయస్సార్‌సీపీ, కూటమి (టిడిపి, బిజెపి, జనసేన) అభ్యర్థులతో పాటు ఈ సారి కాంగ్రెస్ పార్టీ కూడా కొత్త రకమైన ఎతుగడలతో ప్రచార పర్వాన్ని హోరెత్తిస్తూ ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ప్రముఖ సర్వే సంస్థలకు గానీ, ఇంటలిజెన్సు వ్యవస్థకు గానీ అంచనా అంతుచిక్కడం లేదంటున్నారు. చివరి రెండు రోజులు అన్ని పార్టీల అభ్యర్థులకు అత్యంత కీలకంగా మారబోతున్నాయి. ఇప్పటి వరకు అమలు చేసిన వ్యూహాలు, ఆ చివరి రెండు రోజుల వ్యూహాలకు తేడా ఉంటుందని ఆ రెండు రోజులు తడబడితే ఓటమి తప్పదన్న భావనలో ఈ ప్రధాన పార్టీల అభ్యర్థులున్నారు. ముఖ్యంగా బిగ్‌ఫైట్‌ను తలపిస్తున్న జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఈవారం రోజులు వైకాపా, కూటమి టిడిపి, కాంగ్రెస్ పార్టీలు అత్యంత కీలకం కాబోతున్నాయి..

**మంత్రాలయం నియోజకవర్గంలో హోరాహోరీ:**

రాష్ట్ర రాజకీయాల్లోకి చేరుకున్న మంత్రాలయం నియోజకవర్గంలో ఇరు ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీగా కురుక్షేత్ర యుద్ధం తలపించే విధంగా వాతావరణం నెలకుని ఉంది. ఓ పార్టీకి తీసిపోని విధంగా మరో పార్టీ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రణాళిక బద్దంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ఉధృతం చేస్తున్నారు.

• వివరాలు 2లో

# వ్యక్తిగత విషయాలకోస్తే తట్టుకోలేవు..!

- మేం డబ్బులు తీసుకున్నామని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాం
- నీవు దళితులు, బీసీల నుండి డబ్బులు తీసుకొని పదవులు ఇస్తానని మోసం చేయలేదా?
- డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల మే 5, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ వ్యక్తిగత విషయాల జోలికోస్తే మేం మీ వ్యక్తిగత విషయాలు బయటపెడితే నువ్వు తట్టుకోలేవని మేం ఎక్కడైనా డబ్బులు తీసుకున్నామని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకోవడానికి సిద్దమని నీవు దళితుల దగ్గర పదవి ఇస్తానని డబ్బులు తీసుకొని, మరో బీసి దగ్గర డబ్బు తీసుకొని పదవి ఇచ్చిన మాట వాస్తవం కాదా అని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఆయన విలేఖరుల సమావేశంలో మట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నాయకులు, కార్యకర్తల వద్ద డబ్బులు తీసుకుందని బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించడం సరికాదన్నారు. ఆది నిరూపిస్తే తాము రాజకీయాల నుండి తప్పుకోవడానికి సిద్దమని ఆయన అన్నారు. బేతంచెర్లకు చెందిన దళిత మహిళ పిడతల సుబ్బమ్మకు 2014లో ఎంపీపీ పదవి ఇస్తానని రూ.20 లక్షలు తీసుకొని నీవు ద్రోహం చేసింది వాస్తవం కాదా అని దీన్ని నిరూపించేందుకు నేను సిద్దంగా ఉన్నానని ఆయన అన్నారు. అలాగే డోన్ మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చేందుకు సప్తశైల రాజేష్ వద్ద రూ.3 కోట్లు తీసుకోలేదా అని ఆయన అన్నారు. వీటిని మేం నిరూపిస్తామని అందుకు నీవు సిద్దమా అన్నారు. ఇక నాటు సారా, అమ్ముకోమని ముద్దవరంలో కోట్ల సుజాతమ్మ హామి ఇచ్చిందని గూటుపల్లెలో అక్రమంగా ఐరన్ వర్కు చేసుకోమని హామి ఇచ్చిందని అనే మాట అవాస్తవం అన్నారు. అవి ప్రభుత్వ పాలసీ విధానాలు అన్నారు. బుగ్గన నీ పక్కనే లెఫ్ట్ రైట్ ఉండే వ్యక్తులు అక్రమ మద్యం, మట్కా, ఇతర సాంఘీక కార్యక్రమాలు నిర్వహించడంలో దిట్టలు అన్న విషయం అందరికి తెలుసని ఇది నిజం కాదా అన్నారు. ఇలా వ్యక్తిగత విషయాలకోస్తే తాము చిట్టా విప్పితే నీవు తట్టుకోలేవన్నారు. ఇక అభివృద్ధి మాట్లాడుతున్న నీవు ఉన్నవాటిని కొంత ముందుకు తీసుకెళ్లితే వాటిని అభివృద్ధి అని చెప్పుకోవడం తగదన్నారు. డెవలప్‌మెంట్‌కు, ఇంప్రువ్‌మెంట్‌కు తేడా తెలియకపోతే తానేమి చేయలేననా న్నరు. ఇక చేసిన అభివృద్ధిని తనకు చూపుతానని వెంట రావాలని అంటున్న నీవు ఆది ప్రజలకు చూపించు అని ప్రజల్లో ఏవరు అభివృద్ధి చేసి ఉంటే వారికి ఆదరణ లభిస్తుందని మిగిలిన వారిని ఛీకొడతారన్నారు. ప్రస్తుతం మాకు ఆదరణ లభిస్తుందన్నారు. ఇక అక్రమ ఆస్తుల వివరాలను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రాష్ట్రాల్లో ఉన్నటువంటి వాటిని వెలికితీస్తామన్నారు. హైవే కోసం 479, 480 సర్వేనం.లో గల భూమిని మార్టగేజ్‌చేసి ఆ తరువాత వేరేవారి పేరుపైకి బదిలీ చేయడం ఆర్థికనేరం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇక నామినేషన్ విషయంలో తామేదో రాజకీయం చేశామని మాట్లాడుతున్నావని నామినేషన్ పత్రాల్లో ఆస్తుల వివరాలు, ఇతర విషయాలు వెల్లడించకుండా బ్లాంక్‌గా వదలిపెట్టిందని వాస్తవం అని అందుకు సంబంధించిన ప్రూఫ్‌లు తమ ఉన్నాయని ఆయన చరవాణిలో కొన్ని పత్రాలను మీడియాకు చూపించడం జరిగింది. ఈవిషయంలో కలెక్టరు, ఆర్ఓను బెదిరించినట్లు తెలుసో ్ందని ఫోన్‌కాల్ డేటా తీస్తే బహిర్గతం అవుతుందని అందుకు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం కూడ జరిగిందని ఆయన వెల్లడించారు. తాను చేసిన తప్పులను తెలుసుకోకుండా గురుగింజ సామేత మాదిరి వ్యవహారించడం తగదన్నారు. 2004లో కోట్ల సుజాతమ్మ వెంట తిరిగి రాజకీయం తెలుసుకున్న నీవు మమ్ములను విమర్శించే అర్హత లేదన్నారు. 1952లో మీతాత శేషారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాడని ఆ తరువాత సర్పంచ్‌కే పరిమితమయ్యారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర, దేశ రాజకీయాల్లోను ఉంటూ రావడం జరిగిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఇక గన్‌లు పెట్టి బెదిరించే సంస్కృతి తమది కాదని నీదే పెన్నుతో బెదిరించి వేదింపులకు గురిచేసే సంస్కృతి అని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు అని కాకుండా సొంత కులమోళ్ళను సైతం మైనింగ్ పోలీస్ అధికారులతో వేదింపులకు గురిచేసిందన్న విషయాన్ని మరువకు అని హితువు పలికారు. ఇప్పటికైనా పరిధిలో ఉండి మాట్లాడితే బాగుంటుందని లేదంటే తన చిట్టా విప్పుతామని బుగ్గనను జయసూర్యప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. ఆయనతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మండలాధ్యక్షులు యల్ల నాగయ్య, మాజీ ఎంపిటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలున్నారు.

## అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకున్న రెడ్‌క్రాస్..

**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని హరిజన పేటలో జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసెలు పూర్తిగా దగ్ధమై రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. స్థానిక ప్రజాప్రతినిధి కౌన్సిలర్ నాగార్జున ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటి వారికి విషయం తెలుపగా రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్ అధ్వర్యంలో రెండు కుటుంబాలకు రాష్ట్ర కమిటీ వారు పంపిన వంట సామాగ్రి, (కిచెన్ కిట్స్) హైజిన్‌కిట్స్ తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవడానికి టార్పాలినట్లు, మరియు కాత్యాయిన సేవా సమితి వారి సహకారంతో బియ్యం, బ్యాళ్లు, నిత్యావసర వస్తువులు,బట్టలు, దుప్పట్లు, గ్యాస్ స్టౌవ్, పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సీనియర్ నాయకులు రమేష్‌రావు, శ్రీనివాసులు, హరిజనపేటకు సంబందించిన యువకులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ నిర్వాహకులు మాట్లాడుతూ చాల నిరుపేదలు రోజు కూలికిపోయి సంసారాలు నడుపుకునేవారు ఈవిధంగా నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలవడం చాల బాధకరమని పట్టణంలో ఉండే దాతలు వీరికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



## 70వేల మంది ఎస్‌సిలలో ఒక్క అభ్యర్థి దొరకలేదా.. : మాండ్ర



**నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న 70వేల మంది ఎస్‌సిలలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఒక్క అభ్యర్థి దొరకలేదా అని, ఇక్కడి వారిని కాదని ఎక్కడో ఉన్న వారిని తెచ్చి ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తున్నారని నంద్యాల తెదేపా పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు.**

**నందికొట్కూరుటౌన్, మే 5, ప్రభాతవార్త :** మండలంలోని అల్లూరు గ్రామంలో ఆదివారం నందికొట్కూరు మండలంలోని వడ్డేమాను, కొత్తపల్లె మండలంలోని గువ్వలకుంట్లతో పాటు పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎస్‌సి రిజర్వేషన్‌గా ఉండే ఏకైక నియోజకవర్గం నందికొట్కూరు అని, ఈ ప్రాంతంలో ఎస్‌సిలు ఎక్కువగా ఉన్నందునే వారి కోసమే, వారిని రాజకీయంగా ఒక మెట్టు ఎక్కించాలనే ఉద్ధేశంతోనే రిజర్వేషన్ చేస్తే, వైసీపీ పార్టీ మాత్రం స్థానిక ఎస్‌సిలకు మొండిచేయి చూపి ఎక్కడో వైద్య వృత్తి చేసుకునే వారిని ఇక్కడికి తెచ్చి ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తుందన్నారు. ఎస్‌సిలకు తమ పార్టీ ఎంతో విలువ ఉస్తుందని ఊకదంపుడు వాయిస్తున్న వైసీపీ నాయకులకు ఇక్కడ ఉన్న ఎస్‌సిలలో ఒక్కరు కూడా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అర్హులుగా కన్పించలేదా అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో ఉన్నత విద్యావంతులు, రాజకీయంగా అనుభవం ఉన్న వారు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న ఎస్‌సిలు ప్రతి గ్రామంలో ఉన్నారన్నారు. అలాంటి వారిలో ఏ ఒక్కరికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వైసీపీ పార్టీ అవకాశం ఎందుకు కల్పించలేదో అనే విషయాన్ని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఎస్‌సి అలోచించాలన్నారు. చివరకు అదే పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న అర్థర్‌కు కూడా కనీసం కలిసేందుకు కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి అవకాశం ఇవ్వకపోవడంతో అతను మరో పార్టీలో చేరి పోటీ చేసే పరిస్థితి నెలకొందన్నారు. అయితే తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం స్థానికులకే అవకాశం కల్పించాలని చెప్పడంతో ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఏళ్ల తరబడి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న గిత్తా జయసూర్యకు అవకాశం కల్పించాడన్నారు. జయసూర్య అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల మధ్యనే ఉంటాడన్నారు. వైసీపీ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మకుండా ఈ ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సత్యంరెడ్డి, నాగేశ్వరరెడ్డి, సహదేవుడు, పలుచాని మహేశ్వరరెడ్డి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మహా సంగ్రామానికి..మరో 'వారం' రోజులే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కూటమి తరుపున వాల్మీకులకు అవకాశం ఇవ్వడంతో తమకే ఒక్కసారి ఓటు వేసి అవకాశం కల్పించాలంటూ నాలుగు మండలాల ప్రజల వద్ద చెపుతూ టీడీపి అభ్యర్థి ప్రచారం ముమ్మరం సాగిస్తు బిసీలు అధికంగా ఉండడంతో తననే గెలిపించాలని కోరుతూ గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగిస్తున్నాడు. మరో వైపు వైయస్సార్‌సీపీ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తనకు మూడు సార్లు ఎంఎల్ఎగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలు ఈ సారి కూడా తననుగెలిపిస్తే ప్రజా సేవకే అంకితమై సంక్షేమాభివృద్ధికి పాటుపడుతానని, అలుపెరుగని పోరాటం సాగిస్తూ గెలుపే ధ్యేయంగా దూసుకుపోతున్నాడు. అలాగే ఈ సారి కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అడుగు ముందుకేసీ కోసిగి దొరల కుటుంబానికి పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి స్థానం కేటాయించడంతో వారు కూడా పోటీకి సిద్ధమయ్యారు.. దీంతో ఇక్కడ నెలకున్న పోటీ కారణంగా గెలుపోటముల అంచనాలు సైతం అంతుచిక్కడం లేదు. అన్ని పార్టీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ తమ శ్రేణులకు ఉత్సాహం నింపుతున్నాయి.. ప్రధానంగా త్రిముఖ పార్టీల మధ్యే పోటీ పరిస్థితులు కనిపిస్తున్నాయి..

**ఈ వారం రోజులే అత్యంత కీలకం:**
కాగా ఈ నెల 13వ తేది సోమవారం నాడు ఎన్నికల పోలింగ్ జరగబోతున్నందున చివరి రోజులు అన్ని పార్టీలకు అత్యంత కీలకంగా మారుతున్నాయి.. రోజు రోజుకు గడువు దగ్గర పడుతున్నందున ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికి కూడా కొన్ని ప్రాంతాల్లో తమ ప్రచారాన్ని పూర్తి చేయలేకపోయారు. మిగిలిన ప్రాంతాల్లో ప్రచారాన్ని పూర్తి చేసి ఇక ఒకటి, రెండు రోజుల మూడు కొత్త ఎత్తుగడలను సిద్దం చేస్తున్నారు. ఎలాగైనా గెలుపు సాధించాలన్నాదే త్రి పార్టీల ప్రధాన ద్యేయంగా కనిపిస్తోంది. దీని కోసం ఈ చివరి రోజుల్లో కీలక అస్త్రాలను ప్రయోగించేందుకు పార్టీల అభ్యర్థులు సిద్దమవుతున్నారు..ఎన్నికల పోరు హాట్‌వార్‌ను మించిపోతుంది. రకరకాల ప్రచారాలు, పదునైన వ్యూహాలు, సరికొత్త ఎత్తుగడలతో పార్టీలు నిర్వహిస్తున్న ప్రచారం ఓటర్లను సైతం ఖిన్నులను చేస్తుందంటున్నారు. మొత్తానికి ఈ వారం రోజులు ఎన్నికల మంత్రాంగం పతాక స్థాయికి చేరుకోబోతుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది..

## ఎన్నికల ప్రచారంలో చిన్నారులు... ఎన్నికల అధికారులు జరచూడండి ఇట్లా..

### – వైసీపీ, టిడిపి ప్రచారంలో చిన్నారులు..

నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు వారంరోజులే మిగిలాయి. రెండు రోజుల నుంచి ఎలాంటి ప్రచారాలు చేసుకోకూడదన్న నిబంధన ఉంది. ఇక మిగిలిన రోజుల్లో ఇరుపార్టీల ప్రచారాలు హోరెత్తను న్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సోషల్ మీడియాల్లో విస్తృత అసభ్య ప్రచారాలు, వ్యక్తులను కించపరిచేవిధంగా కార్టూన్లు ప్రచురించుకుంటు న్నారు. ఈసందర్భంగా ప్రచారం కోసం చిన్నారులను సైతం వదలని సందర్భాలున్నాయి. ఇటువైసీపీ, అటు టిడిపి ఇరువురు కూడ వారి వారి జెండాలు ఇచ్చి ప్రచారంలోకి చిన్నారులను ఉపయోగించుకోవడం ఎన్నికల అధికారులకు కనబడడం లేదా అని రాజకీయ మేధావులు ప్రశ్నిస్తున్నారు. అసలే ఎండాకాలం నంద్యాల జిల్లాలో 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు మొదలవుతున్నాయి. ఇటీవల కాలంలో వడదెబ్బకు ఇరువురు ఉపాధ్యాయులతో పాటు నలుగురు వృద్దులు కూడ మృతిచెందిన సంఘటనలున్నాయి. ఈ ఎర్రటి ఎండలో చిన్నారులను ప్రచారానికి ఉపయోగించుకోవడం ఎన్నికల కమిషన్ దృష్టికి రాలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చిన్నారులకు వడదెబ్బ తగిలితే ఏవరు బాధ్యులు అంటూ వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చిన్నారులకు జెండాలిచ్చి అభ్యర్థులను జై జై అని పలికిస్తు వీధుల వెంట తిప్పుతూ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నప్పటికి ఏ పార్టీపైన కూడ చర్యలు తీసుకోకపోవడం విశేషం.ఎన్నికల హడావిడిలో ఎన్నికల అధికారులు కేవలం అభ్యర్థుల ప్రచారాలు వారి ఖర్చులను, ప్రచారాలను చుస్తున్నారు కానీ ఇటువంటి సంఘటనల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టకపోవడం విశేషం.




## రాష్ట్ర సమగ్ర అభివృద్ది జగనన్నతోనే సాధ్యం..

### – వేదావతి ప్రాజెక్టు పూర్తి అయితే సస్యశ్యామలం
### – ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి



**ఆస్పరి,మే 5,ప్రభాతవార్త**

రాష్ట్ర సమగ్ర అభివృద్ది చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని డి కోటకొండ, కైరుప్పుల గ్రామాల్లో సర్పంచ్‌లు బిటి జయలక్ష్మి,కాసారం తిమ్మక్క,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టు పూర్తి అయితే ఆలూరు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఆలూరును అభివృద్ది చేసేందుకు తాను భాద్యత తీసుకుంటానని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నుంచి వైసిపి తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను,ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బివై రామయ్యలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో సాగు,తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు అభివృద్ది భాద్యత నాదేనని అన్నారు. మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాజెక్టును నిర్మించి యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ,సిసి రోడ్లు పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల యుద్దంలో 175/175 అసెంబ్లీ స్థానాలు,25/25పార్లమెంట్ స్థానాలు దేవుని దీవెనల వలన ప్రజల ఆశీస్సుల వలన పేదవాడి పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని విరుపాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ జిల్లా కోకన్వీనర్ సురేంద్రరెడ్డి, జడ్‌పిటిసి దొరబాబు,ఎంపిటిసి లక్ష్మి,ఆస్పరి,చిప్పగిరి వైసిపి కన్వీనర్లు పెద్దయ్య, మారెయ్య,ఎంపిపి సుంకర ఉమాదేవి,రామాంజనేయులు,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,వైసిపి కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు,రాజగోపాల్‌రెడ్డి, దత్తాత్రేయరెడ్డి,మాజీ చైర్మన్ కేశవరెడ్డి,సర్పంచ్‌లు హరికృష్ణ,తోయాజాక్షప్ప,నాయకులు రాజన్నగౌడ్, నాయుడు,మనోహర్ రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,శివారెడ్డి,దుమ్ము నరసింహులు,కేశవరెడ్డి,నాయుడు, బిటెక్ బద్రి,జికె వీరేష్,మసాల ప్రకాష్,లక్ష్మన్న,రాజశేఖర్,వేణు,లక్ష్మినారాయణ,ఎల్లప్ప,రంగన్న, విజయ్‌కుమార్,బాలు,మల్లేష్,బిటి సుంకన్న,బిటి రంగన్న,ఉసేని,నరసింహులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపిని వీడి టీడీపీలో చేరిక



**చాగలమర్రి,మే5,ప్రభాతవార్త:**

చాగలమర్రి పట్టణంలోని మల్లెంవీధికి చెందిన కొందరు వైసీపీని వీడి ఆదివారం భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరారు. మల్లెంవీధికి చెందిన మల్లెం లక్ష్మినారాయణ, మల్లెం లక్ష్మినరసింహులు, మురళీకృష్ణ, దయానంద, రమేష్, శంకర్, సత్యనారాయణ, విష్ణునారాయణ, శ్రీనివాసులు, శివశంకర్, నాగరాజు, శ్రీనివాసులు, మల్లెం రామయ్య, అన్నయ్య, ఎం.రాధమ్మ, వెంకటలక్ష్మమ్మ, సుబ్బలక్ష్మమ్మ, ఈరమ్మ, దానమ్మ, జయంతిలతోపాటు మరో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, తెలుగుదేశం పార్టీ బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్, టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి, జెట్టి నాగరాజు, మౌలాలి, అనిఫ్, అజీజ్, అబ్దుల్లా, కండక్టర్ పీరయ్య, లక్ష్మినారాయణ గౌడ్, ప్రతాప్, గుత్తి నరసింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక



**దేవనకొండ,మే 5,ప్రభాతవార్త**

మండలంలోని పి కోటకొండ గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి కుటుంబ సభ్యులు కౌలుట్ల స్వామితో పాటు వారికి సంబంధించిన 10కుటుంబాలు మాల వీధికి సంబంధించిన 20కుటుంబాలు ఎస్‌సి కాలనీకి చెందిన 20కుటుంబాలు వైసిపిని వీడి ఆదోనిలోని ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ్ స్వగృహంలో టిడిపి పార్టీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ఆకర్షితులై టిడిపిలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లెపల్లి రంగడు, కప్పట్రాళ్ల మల్లికార్జున,సి రామాంజనేయులు,పాడే అంజినయ్య,లారీ కిట్టు, మిన్నాళ్ల గారి లక్ష్మణస్వామి,వై వెంకటేష్,యం రంగడు,దుబ్బనగుర్తి రామలింగడు,కురవ రామలింగడు,వై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గణపురంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**పగిడ్యాల, మే 5,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ఎం.గణపురంలో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక చింతలపల్లి కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్‌ఆఫ్ రికార్డుఅవార్డు గ్రహీత శ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ,ఆత్మ, పరమాత్మ అను మూడు అత్మల వివరంతెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాదన తో ధర్మముల స్థాపన జరుగుతుందన్నారు. అదేవిధంగా త్రైత సిద్ధాంతం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. అకార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూ జ్ఞాన జ్ఞానవేదిక చింతల పల్లి కమిటీ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి,కుమార ఆచారి, నాగమద్దిలేటి, సంజీవ, చక్రపాణి, శేషన్న, పార్థసారధి, రమణమ్మ, వరలక్ష్మి, రాణమ్మ, కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు రోడ్డు ప్రమాదంలో మృతి



**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ తెలుగు పండితురాలిగా పనిచేస్తున్న భవానీ లీలావతమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. లీలావతమ్మ హైదరాబాద్ దారిలోని జడ్‌చర్ల వద్ద లారీ ప్రమాదంలో మరణించారు. 2017 సంవత్సరం నుంచి తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఆమె ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని కవితా రచనల ప్రతులను అవిష్కరింపజేశారు. పాఠశాలలోని విద్యార్థులతో కవితలు రాయించి విద్యార్థి కలకవనం అనే పుస్తకాన్ని ప్రచురింపజేశారు. పలుచోట్ల జరిగిన అష్టావదానం, సహస్రవదానం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రముఖ అధ్యాత్మిక ప్రసంగికులు పద్మాకరావు, రత్నాకర్‌రావులతో ఘన సత్కారాలు పొందారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మూడు పర్యాయాలు జిల్లా కలెక్టరు ద్వారా అవార్డులను అందుకున్నారు. ఈమె మరణం సాయిహితి రచన లోకానికి తిరని లోటని పలువురు పేర్కొంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండల, జిల్లాస్థాయిలోని ఉపాధ్యాయులందరు ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని నివాళ్లు అర్పించారు.

## విదేశి ప్రతినిధులకు ఆహ్వానం పలికిన ఎన్నికల సంఘం

**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎన్నికలు అత్యుత్తన్న ప్రమాణాలతో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న తరుణంలో ఆ ఎన్నికలు ఏవిధంగా జరుగుతాయి. ఎన్ని కోట్ల మంది ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఏవిధంగా నిర్వహిస్తుంది అనే అంశాలను తిలకించేందుకు విదేశీ ప్రతినిధులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం పలికింది. మే 4వ తేది నుండి ప్రారంభమయ్యే ఈకార్యక్రమం భారత దేశ ఎన్నికల వ్యవస్థ యొక్క సూక్ష్మ నైపుణ్యాలతో పాటు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఉపయోగించే ఉత్తమ పద్దతులను విదేశి ఎన్నికల నిర్వహణ సంస్థలకు పరిచయం చేయడానికి ఎన్నికల సంఘం విచ్చేస్తుంది. 23 దేశాలు ఎన్నికల మేనేజ్‌మెంట్ బాడీస్ నుండి 75 మంది అంతర్జాతీయ సందర్శకులు ఎన్నికలను వీక్షించేందుకు వస్తున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనరు రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు, జ్ఞానేష్‌కుమార్, సుకుబీర్‌సింగ్ సంఘులు ప్రతినిధులనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి




**చాగలమర్రి,మే5,ప్రభాతవార్త:**

ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని ఎస్ఐ రమణయ్య కోరారు. ఆదివారం కేంద్ర ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో పట్టణంలోని పలు వీధుల గుండా కవాతు నిర్వహించి ఆయా సెంటర్లల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే పోలీస్ యాక్షన్ రుచి చూడాల్సి ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాల న్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బుల పంపిణీ, ఇతర ప్రలోభాలకు ప్రజలను గురిచేయరాదన్నారు. అటువంటివి ఎక్కడైనా జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## బెల్లంఊట ధ్వంసం



**చాగలమర్రి,మే5,ప్రభాతవార్త:** మండలంలోని డీవనిపెంట చెంచుగూడెం సమీపంలోని నల్లమల అటవీప్రాంతంలో సుమారు 400లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేసిటన్లు డీవనిపెంట సెక్షన్ ఫారెస్టర్ శ్రీనివాసులు నాయుడు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజర్ శ్రీపతినాయుడు ఆదేశాల మేరకు డీవనిపెంట బీట్‌లో అటవీ సంరక్షణలో భాగంగా నల్లమల అటవీ ప్రాంతంలో పర్యటిస్తుండగా సారా బట్టీలు కనిపించాయన్నారు. దీంతో నాటుసారా తయారీకి రెండు పెద్ద డ్రమ్ముల్లో ఉన్న సారా బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత : అడవులను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని డీవనిపెంట సెక్షన్ ఫారెస్టర్ శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజి నాగార్జునసాగర్ టైడర్ రిజర్వుడ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్నందున వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు

న్నమన్నారు. అడవులకు ఎవరైనా నిప్పుపెట్టినా, వన్యప్రాణులను వేటాడిని, వృక్షాలను నరికినా అటువంటి వారి పై అటవీ సంరక్షణ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. చెట్లను నరకడం వల్ల వృక్ష సంపద తగ్గిపోయి వాతావరణ సమతుల్యలేక అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని దీనంతటికి చెట్లు లేకపోవడమే కారణమన్నారు. ప్రజలు చెట్లు నాటి అటవీ సంపదను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సుభాష్, ప్రొటెక్షన్ వాచర్లు హనుమంతు, రాముడు, నరసింహ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తి అరెస్ట్

### – 93 మద్యం బాటిళ్లు స్వాధీనం



**బనగానపల్లె,మే5,ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బీరవోలు గ్రామానికి చెందిన చాకలి మనోహర్ అనే వ్యక్తిని అక్రమంగా మద్యం కలిగి ఉండడంతో అరెస్ట్ చేసినట్లు నందివర్గం ఎస్ఐ పి.తిరుపాలు ఆదివారం తెలిపారు. ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు చాకలి మనోహర్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన 93 ఓల్డ్ మంక్ మద్యం బాటిళ్లను కలిగి ఉన్నాడన్న సమాచారం మేరకు దాడిచేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మే 25 వరకు కళాసాధన వేసవి శిబిరాలు



**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో కళారాధన, ఉచిత లలిత కలల, క్రీడల శిక్షణా శిబిరం మే 25వ తేది వరకు నిర్వహించబడుతుందని కళారాధన అధ్యక్షులు డా.మధుసూదన్‌రావు తెలిపారు. ఆదివారం శిక్షణా శిబిరాన్ని పురపాలక పాఠశాల అవరణలో లాంఛనంగా ప్రారంభించారు. వేసవి సెలవుల్లో బాలలు, యువత ఈ లలిత కళలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువుల్లో కూడ రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఈశిక్షణా శిబిరంలో శాస్త్రీయ నృత్యం, సంగీతం, లలిత సంగీతం, వాద్యసంగీతం గీటారు, కీ బోర్డు, మిమిక్రీ, చిత్రలేఖనం, చేతివ్రాత, హస్తకళలు, పద్యపఠనం వంటి అంశాలతో 25 మంది కోచ్‌లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. పాల్గొన్న అందరికి ప్రశంస పత్రాలు అందజేస్తామన్నారు. సమావేశంలో రంగనాధ్, కళ్యాణి, లలితా సరస్వతీ, రజాక్, వెంకటేష్ బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా మా సేవా కార్యక్రమం

**మద్దికెర,మే 5,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో గత కొన్ని సంవత్సరాల నుండి విద్య,ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు కోచింగ్,రక్తదాన శిబిరం,చెట్ల పెంపకం,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఏర్పడిన ఆపద్బాంధవ సేవా సమితి రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తామని ఆపద్బాంధవ సేవా సమితి అధ్యక్షులు చొక్కా సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత నిజ జీవితంలో రాజకీయ రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మా సేవా సమితి తరుపున నన్ను అనేక రకాల పార్టీ నాయకులు పార్టీలోకి రమ్మని పిలవగా మరికొందరు మా సేవా సమితిని వేరే సమితిలోకి విలీనం చేయమన్నారని కానీ మాకు అలాంటి ఆలోచన లేనందున ఏ నిర్ణయం తీసుకోకుండ మా సేవా సమితి ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి వేగవంతం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ మేళ కూడా నిర్వహించడానికి సిద్దమవుతుందన్నారు.

## ప్రతి పేదవాడికి అండగా వైసిపి ప్రభుత్వం..!

**హొళగుంద,మే 5,ప్రభాతవార్త**



ప్రతి పేదవాడికి వైసిపి ప్రభుత్వం ఉంటుందని,అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసాలు అన్నారు. ఆదివారం మండలంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి గెలుపు కోసం వైసిపి నాయకులు,కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి,ఎంపి అభ్యర్థిగా బివై రామయ్యలకు ఓటు వేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదవాడు ఎదగాలంటే సిఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు మద్య దళారులు లేకుండ నేరుగా లబ్దిదారుల ఖతాల్లో జమవుతున్నాయన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అన్నీ మోసపూరిత హామీలు ఇస్తున్నారని ఆయన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డబసప్ప, మల్లయ్య, షేక్షావలి,అబీబుల్లా,శంకరప్ప,హనుమప్ప, రామకృష్ణ, కృష్ణయ్య, మృత్యుంజయ, రహంతుల్లా, అసీఫ్, సైఫుల్లా,రఫిక్,వెంకటేష్ తదితరులు పాలొన్నారు.

# భానుడి భగభగ..!





**కర్నూలు, మే 05, ప్రభాతవార్త :** ఎండలతో నిప్పుల కుంపటిని తలపిస్తుంది. చాలా చోట్ల రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతతో చాలా జిల్లాలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాలలో నమోదవుతున్న పరిస్థితి ఉందని వాతావరణ శాఖ తాజా హెచ్చరికలతో అర్థం అవుతుంది. తాజాగా పలు ప్రాంతాలలో 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత పదేళ్లలో ఏప్రిల్ చివరి వారంలో ఇన్ని చోట్ల ఇంత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే మొదటిసారి. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన అధికారులు ఎండ సమయాల్లో బయటకు వెళ్లకూడదని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

మండుతున్న ఎండలతో నిప్పుల కొలిమిని తలపిస్తుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న పరిస్థితులు బయటకు వెళ్లాలంటేనే భయాందోళన కలిగిస్తున్నాయి రాయలసీమ ప్రాంతాలలో అత్యధికంగా 45 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడం రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తుంది. 11 దాటిందంటే రోడ్లన్నీ నిర్మానుష్యం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు బద్దలు కొడుతూ ఏప్రిల్ నెలలోనే నమోదయ్యాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణ శాఖ ప్రజలు అలర్ట్ గా ఉండాలని సూచిస్తుంది. 11 దాటిందంటే రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి కూడా జనాలు ఉదయం లేదా సాయంత్రం బయటకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. రానున్న రెండు రోజుల్లో చాలా చోట్ల 46 డిగ్రీలు, ఆపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో 13 జిల్లాలలో తీవ్రమైన వడగాలులు వీస్తాయని అంటున్నారు. మే ఆరవ తేదీ నుంచి పరిస్థితి మరింత తీవ్రంగా ఉండనుందని హెచ్చరిస్తున్నారు. ఎండలు, వడగాలుల దెబ్బకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి ఉదయం 8గంటల నుంచే సూర్యుడు నిప్పులు కక్కుతుండటంతో పాటు వడగాల్పులు వీస్తుండటం తో ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. వారం రోజుల క్రితం వరకు జిల్లాలో 45.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జిల్లాలో రెడ్ అలెర్ట్ ప్రకటించారు... కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా పెరిగి పోవడంతో రాతి వేళల్లో కూడా ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు.

వేసవి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 8 డిగ్రీల మేర అధికంగా నమోదవుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ తరుణంలో నైరుతి రుతుపవనాల గురించి వాతావరణశాఖ కీలక సమాచారాన్ని వెల్లడించింది. దక్షిణాసియా మొత్తం సాధారణంకన్నా ఎక్కువగా వర్షాలు కురుస్తాయని సౌత్ ఆసియా క్లైమేట్ అవుట్‌లుక్ ఫోరం తెలిపింది. పసిఫిక్ లో ఏర్పడిన ఎల్ నినో బలహీనపడి లానినో ఏర్పడుతోందని, ఆగస్టు-సెప్టెంబరు మధ్య ఇండియాలో సాధారణంకన్నా అధికంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. వేడెక్కిన ఉపరితల జలాలు ఎల్ నినో వల్ల పసిఫిక్ లో ఉపరితల జలాలు వేడెక్కి దేశంలో రుతుపవనాలను ప్రభావితం అవుతాయి. పొడి వాతావరణం, తక్కువ వర్షపాతం నమోదవడానికి అవకాశం ఉంది. లానినా అనేది దీనికి పూర్తి భిన్నం. రుతుపవనాల సీజన్ లో సాధారణంకంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ శాస్త్రవేత్త తెలిపారు. ఈ ఏడాది జూన్-సెప్టెంబరులో దక్షిణాసియాలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణంకన్నా అధికంగా వర్షాలు కురుస్తాయి. అయితే ఈశాన్య, తూర్పు, ఉత్తర ప్రాంతాల్లో తక్కువ వానలు కురుస్తాయి. ఒక మోస్తరుగా ఎల్ నినో పరిస్థితులు దక్షిణాసియాలోని చాలా ప్రాంతాల్లో సాధారణంకంటే గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈ అంచనాలను దక్షిణాసియాలోని తొమ్మిది వాతావరణ విభాగాలు సంయుక్తంగా రూపొందించాయి. దీనికి అంతర్జాతీయ నిపుణుల సహకారం కూడా తోడైంది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితులు ఒక మోస్తరుగా ఉన్నాయని, నైరుతి మొదటి సీజన్ కు తటస్తమవుతుందని ఎస్‌ఏఎస్సీఓఎఫ్ అంచనా వేసింది. రెండో దశ నాటికి లానినా పరిస్థితులు ఏర్పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హిందూ మహాసముద్ర ద్విధ్రువ పరిస్థితులు భారత్‌లో రుతుపవనాలకు అనుకూలంగా ఉన్నాయి అనే కోణంలో శాస్త్రవేత్తలు పరిశీలన జరుపుతున్నారు. ఉత్తరార్థ గోళంలో మంచు కవచం తక్కువగా ఉండటంతో వర్షాలు బాగా కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

## అదరహో....నకిలీ వేళ్లు.. వస్తున్నాయి జాగ్రత్త.. జాగ్రత్త..!



### - ఎన్నికల అధికారులు అప్రమత్తం...

**మానవుని మేధస్సు రోజు రోజుకు మితిమీరి పోతుంది. అక్రమాలకు తావ్వించేందుకు రక రకాల మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరగాళ్లు నగదును దోచుకుంటుంటే ఎన్నికల హడావిడిలో కొంత మంది నకిలీ వేళ్లు అమ్మకానికి పెడుతూ వాటి ద్వారా దొంగ ఓట్లు వేసేందుకు రడీ అవుతున్న సందర్భాలున్నాయి. ఇందుకు నిదర్శనమే ఈ నకిలీ వేళ్ళ భాగోతం.**

**నంద్యాల విద్య,మే 05, ప్రభాతవార్తః** పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరిగేందుకు ఎన్నికమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తుంది. నేటికి నామినేషన్ల ప్రక్రియ స్క్రుటి కూడ పూర్తి అయింది. ఇక మిగిలింది నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల ప్రచారపర్వం, ఓటింగ్ ప్ర క్రియ మిగిలిఉంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు వివిధ రకాల ఎత్తులకు పాల్పడుతున్నారు. పోల్ మేనేజ్‌మెంటు విషయంలో ఇరుపార్టీలు ఒక అంచనాకు వచ్చాయి. ఈఎని న్నకలు ఇరుపార్టీలకు కూడ ప్రతిష్టాత్మకంగా ఉండడం విశేషం. ఓటింగ్ వేసేటప్పుడు ఓటరుకు ఎడమచేయి మొదటి వేలుకు ఇంకు గుర్తుతో వేస్తే ఓటువేసినట్టు నిర్ధారణ అయితే కొంత మంది రాజకీయ నాయకుల అనుచరులు దొంగ ఓట్లు వేసేందుకు నకిలీ వేళ్లు రడీచేసి పెట్టుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఎన్నికల విధులకు వెళ్తున్న పోలింగ్ అఫీసర్లు, ఏపీఓలు, ఓపిఓలు జర జాగ్రత్తగా తనిఖీచేయాల్సి న సందర్భాలు వస్తున్నాయి. పోలింగ్ అఫీసర్లు ఓటువేసే ముందు ఈ నకిలీ వేళ్ళ, ఒరిజినల్ వేళ్ళ అని అవసరం కూడ రావచ్చని కొంతమంది మేధావులు అలోచిస్తున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కొత్త నిబంధనలు జారీచేయాల్సి న అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు. నకిలీ వేళ్ళతో పోలింగ్ అధికారులకు ఒక విధమైన భయం నెలకొంది. కారణం ఏమంటే మహిళల వేళ్లులాగడంతో కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ వీటిపై మహిళలకు, పురుషులకు ఇంకు గుర్తువేసే పోలింగ్ అధికారులుగా మహిళలను నియమిస్తే ఈసమస్య తొలగిపోతుందని పేర్కొంటున్నారు. ఈసమస్యపై ఎన్నికల కమిషన్ ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బంది కోరుతున్నారు.

## టి.డి.పిపార్టితోనే రాష్ట్రాభివృద్ది

**క్రిష్ణగిరి,మే5,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీతోనే ఏ.పి రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పత్తికొండ టి.డి.పి అభ్యర్థి కె.యి శ్యాంకుమార్,కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజు అన్నారు.ఆదివారం రోజు క్రి ష్ణగిరి మండల పరిదిలోని కోయిలకొండ,ఎరుకలచెర్వు,మాదపురం,అమకతాడు,కర్లకుంట,పుట్లూరు గ్రామాల్లో టి.డి.పి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు రోడ్‌షో ల్లో మాట్లాడుతూ ఏ.పి రాష్ట్రాభివృద్ధి టి.డి.పి పార్టీతోనే సాధ్యమని అన్నారు.చంద్రబాబు నాయుడు విడిపోయిన రాష్ట్రాన్ని బాగుచేస్తే వైసీపీ అదికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టివేసిందన్నారు.వైసీపీ నాయకులు పంచభూతాలను వదలకుండా నీరు,మట్టి,ఇసుకను దోపిడి చేశాయన్నారు.టి.డి.పి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు.యువతలకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.పరిశ్రమలు తీసుకొనివస్తామన్నారు.అధికా ర పార్టి నాయకులు గంజాయి,డ్రగ్స్‌కు అలవాటు చేశారన్నారు.ఇక్కడున్న ఎమ్మెల్యే ఇక్కడ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.కనీసం ఒక్క రోడ్డు కూడ వేయలేదన్నారు.గుంతలకు కూడ మట్టి వేయలేదన్నారు.కనీసం త్రాగునీటిని కూడ అందించలేక పోవుచున్నారన్నారు.ఈ ప్రచా ర కార్యక్రమంలో మండల టి.డి.పి నాయకులు ఆలంకొండ నబిసాహెబ్,కటారుకొండ మర్రి శ్రీరాములు,బొంతిరాళ్లరఫీ,మాదపురం ప్రసాదు,గురుస్వామి,అమకతాడు వీరభద్రుడు,కోయిల కొండ లక్ష్మీఈశ్వరయ్య,ఉపసర్పంచు ఆకుల గంగన్న,కొక్కునాగన్న,ఎరుకలచెర్వు సర్పంచు ప్ర వీణ్,కావలి నరసింహులు,దస్తగిరి,వెంకటేశ్వరరెడ్డి,కర్లకుంట రామకృష్ణ,వెంకటరాముడు,పుట్లూ రు,పుల్లన్న,ఉప్పరి రాముడు తదితరులు పాల్గోన్నారు.

# శ్రీశైల దర్శనం.. సకలపాపహరణం..!



**కర్నూలు, మే 4, ప్రభాతవార్తః** ఇక్ష్వాకులు, రెడ్డి రాజులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి, పెమ్మసాని, విజయనగర లాంటి రాజులు ఎందరో సేవలు చేసిన మహాక్షేత్రం.పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు పూజలు చేసిన శ్రీమల్లికార్జునుని పవిత్రధామం. శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ఒక భాస్కర క్షేత్రము %ళి3ఠి% శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.

**శాసనాధారాలు :** శ్రీశైలం చరిత్రకు ఆధారాలుగా ఉన్న శాసనాల్లో మొదటిది సా.శ.6వ శతాబ్ది నాటిది. ఆరవ శతాబ్ది నాటి మైసూరులోని కదంబరాజుల తాల్గుండి శాసనంలో మొదటిసారి శ్రీశైలం పేరు కనిపిస్తోంది.

**సాహిత్యాధారాలు:** తెలుగు, తమిళ, కన్నడ గ్రంథాల్లో దీని ప్రశంస విస్తారంగా కనిపిస్తోంది. సా.శ. 6, 7 శాతాబ్దాల నాటి తమిళ శైవ గ్రంథం తేవరంలో అప్పర్, సుందర్, నమ్మందర్ అనే పేర్లున్న భక్తకవులు శ్రీశైలాన్ని గురించి గానం చేశారు. తిరుప్పొపురం (శ్రీపర్వతం) అని పేర్కొన్నారు. సా.శ.14వ శతాబ్దం నాటి శైవకవియైన పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రములో కరమొప్పు దక్షిణ కైలాసము అంటూ శ్రీశైలాన్ని కీర్తించారు.తెలుగు సాహిత్యంలో తొలి యాత్రాచరిత్రగా పేరొందిన కాశీయాత్ర చరిత్రలో శ్రీశైలం 1830ల నాడు ఎలా ఉందన్న వివరాలు దొరుకుతున్నాయి. 1830లో చెన్నపట్టణం నుంచి కాశీకి యాత్రగా వెళ్ళిన గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య ఆ ఏడాది జూన్ 16 నాటికి శ్రీశైలం చేరుకున్నారు. ఆయన వ్రాసిన దాని ప్రకారం 1830ల్లో ఈ ప్రాంతం కందనూరు నవాబు అధీనంలో ఉండేది. శ్రీశైలం కొండమీద వాసయోగ్యమైన పరిస్థితులు లేకపోవడమూ, క్రూరమృగాల భీతి ఉండడంతో ఈ ఆలయాల అర్చకులు, కందనూరు నవాబు తరఫున యాత్రికుల నుంచి హాశ్శీలు తీసుకునే ముసద్దీలు ఆత్మకూరు పట్టణంలో కాపురం ఉండేవారు. ఉత్సవాలకు వచ్చే సాధారణ భక్తులకు ఒక్కొక్కరికీ రూ.7, గుర్రానికి రూ.5, అభిషేకానికి రూ.3, వాహనోత్సవం చేయిస్తే ఉత్సవపు సెలవులు కాక రూ.43, దర్పణసేవోత్సవానికి రూ.3 ప్రకారం నవాబుకు చెల్లించాల్సివచ్చేది. శ్రీశైలానికి వెళ్ళే నాలుగు బాటల్లో ఆత్మకూరు బాట తప్ప మిగిలిన దారులు ఉత్సవాలు కాని సామాన్యమైన దినాల్లో వెళ్లేందుకు వీలే లేని స్థితిలో ఉండేవి. చెంచువాళ్ళ భయం, అడవి జంతువుల భయం విస్తరించివుండేది. చెంచువాళ్ళు ఆటవికులైనా అప్పట్లో చాలామంది దారినపోయే యాత్రికులను యాచించి తినే అలవాటు పడ్డారని వ్రాసుకున్నారు. ప్రతిరోజూ పల్లకీసేవ జరిగేది. చైత్రమాసంలో భ్రమరాంబ అమ్మవారికి తామసపూజలు జరిగేవి. అర్చకులు ఒకరొకరు మార్చి మార్చి డ్యూటీలు చేసుకునేవారని ఉంది.%ళి4ఠి

**స్థల పురాణం :** పూర్వం అరుణాసురడు అనే రాక్షసుడు ఈ ప్రపంచాన్ని పరిపాలించేవాడు. అతను చాలా కాలం పాటు గాయత్రీ మత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి ద్విపాదాలచే, చతుష్పాదాలచే మరణం లేకుండా వరం పొందాడు. వరం ప్రభావంతో భయపడిన దేవతలు ఆదిశక్తిని ప్రార్థించారు. అమ్మవారు ప్రత్యక్షమయి అరుణాసురుడు తన భక్తుడని గాయత్రీ మంత్రం జపిస్తున్నంతవరకు అతనిని ఎవరూ ఏమీ చేయలేరని చెపుతుంది. తర్వాత దేవతలు పథకం ప్రకారం దేవతల గురువు అయిన బృహస్పతిని అరుణాసురుని దగ్గరికి పంపిస్తారు. అరుణాసురుడు దేవ గురువు బృహస్పతి రాక గురించి ఆశ్చర్యం వ్యక్త పరుచగా, బృహస్పతి అందుకు సమాధానంగా ఇద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి ఈరాకలో వింత ఏమి లేదని చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రి మంత్రం జపాన్ని మానేస్తాడు. దానికి కోపించిన ఆదిశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంసాఖ్యకంగా భ్రమరాలని సృష్టిస్తుంది. ఆ భ్రమరాలు అరుణాసురుడిని అతని సైన్యాన్ని సంహరిస్తాయి.

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం..



**మద్దికెర,మే 5,ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యమని దానికి అనుగుణంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తాలుక అభివృద్ధికి తోడ్పడుతున్నారని కంగాటి సాయి తేజస్విని,శివారెడ్డిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు రాష్ట్ర ప్రజలందరిని ఆకర్షించాయన్నారు. ప్రజల కోసం మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు,సర్పంచ్ బురుజుల విజేయుడు,కృష్ణయ్య యాదవ్,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి మద్దతుగా కర్నూలు బ్రహ్మణులు ప్రచారం

**కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీకి మద్దతుగా కర్నూలు బ్రహ్మణులు 2 వ వార్డు మధ్వ వీధిలో టీజీ భరత్‌కు మద్దతుగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో బ్రహ్మణులకు ఇచ్చిన హామిలను వివరిస్తు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి టీజీ భరత్‌ను గెలిపించాల్సిందిగా మాధ్వ వీధి బ్రహ్మణులను కోరారు. అందుకు బ్రహ్మణులందరు సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బ్రహ్మణ నాయకులు ఎన్ వెంకటరామరాజు, సందేల్ చంద్రశేఖర్, మారుతి శర్మ, రవి శర్మ, దేవి ప్రసాద్, శివప్రసాద్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.




Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **V.M.V Krishna Prasad**

S/oV.Laxmaiah Resident of House No: 4/149/49, Teachers Colony, Dhon Town, Nandyal District, Andhra Pradesh.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH**

Name of Constituency : **141- DHONE ASSEMBLY CONSTIYUENCY**

I, **V.M.V Krishna Prasad** S/o Sri. V.Laxmaiah (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| (a) | (b) | (c) |
|---|---|---|
| FIR No. with name and address of Police Station concerned | Case No. with Name of the Court | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.) |
| FIR No. 86/2017 of Dhone Town P.S | CC No: 145/2017 Hon'ble 6th Addl District Judge cum SC/ST Court, Kurnool | U/s 323, 506, r/w 34 CPC and Seet 3(1) 10 of SC/ST (POA) ACT |

Sd/- V.M.V KRISHNA PRASAD S/o V. LAXMAIAH
Teachers Colony, Dhon Town, Nandyal District,
141- DHONE ASSEMBLY CONSTIYUENCY

# నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్..

**: మే 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకోండి**
**: ఈ మూడు రోజుల్లో ఫామ్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు**
**: పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుదారులకు ఎస్ఎంఎస్ పంపించాం**
**: పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కర్నూలు, మే 05, ప్రభాతవార్త :** సోమవారం నుండి మే 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఆయా నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, అనివార్య కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతే, ఏ నియోజక వర్గంలో ఓటు ఉంటే, ఆ నియోజకవర్గం ఆర్వోకు 6,7,8 తేదీల్లో ఫామ్ 12 దరఖాస్తు, ఎన్నికల డ్యూటీ ఆర్డర్‌లను సమర్పించి, అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కూడా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఆదివారం 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని బి-క్యాంప్ లోనున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను, 137 - కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏ క్యాంపు లోనున్న ఇందిరా గాంధీ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను, 143-కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పాత కంట్రోల్ రూమ్ దగ్గరగల ప్రభుత్వ టౌన్ మోడల్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్ల లో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ విభాగాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఓటరుకు వారి నియోజకవర్గం, ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలు తెలుపుతూ ఓటు హక్కు వినియోగించు కోవలసిందిగా వారి మొబైల్ ఫోన్ లకు సందేశం (ఎస్ఎంఎస్) పంపించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఫెసిలిటేషన్ సెంటర్ లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాలు 6,7,8 తేదీల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షేడ్,కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం కల్పించామని కలెక్టర్ వివరించారు..ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఆర్వో, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్వో, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్వో, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# "షష్టిపూర్తి" లోగా ప్రతి గ్రామాన కార్యకర్తలను నియమించాలి



**-విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు**

కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్తః ఆగష్టులో జరిగే విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి లోగా ప్రతి గ్రామాన కార్యకర్తలను నియమించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయ భరత మాత మందిర ప్రాంగణం రెవిన్యూ కాలనీలో జరిగిన కర్నూలు జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దాదాపు 200 గ్రామాల్లో కనీసం ఐదు మందితో విశ్వహిందూ పరిషత్ కమిటీలు వేయాలని ఆయన పేర్కొన్నారు. హిందూ సామాజిక ధర్మ సంస్థగా 1964లో సేవా సురక్ష సంస్కార్ అనే ధ్యేయ వాక్యాలతో ప్రారంభించబడిన విశ్వహిందూ పరిషత్ అనే సంస్థ 59 సంవత్సరాలు అప్రతిహతంగా తన కార్యకలాపాలను దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా సుమారు 125 దేశాల్లో నడిపిస్తు హిందువులకు సనాతన ధర్మానికి ఆలయాలకు, ధర్మ గ్రంథాలకు రక్షణ కల్పిస్తు 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే పనిచేసే కార్యకర్తల అంకితభావం, నిబద్ధత, శిక్షణలే ఇంతటి ఘనత సాధించడానికి కారణమని తెలియజేశారు. నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకునే కార్యకర్తలు తమ సమయాన్ని దేశం కోసం ధర్మం కోసం మన పవిత్రమైన సమయాన్ని ఇస్తున్నామని భావించి విశ్వహిందూ పరిషత్ సంఘటనా కార్యక్రమంలో పనిచేయాలని పిలుపనిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, రాష్ట్ర సహ సేవా కన్వీనర్ పిపి గురుమూర్తి, జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్, సహకార్యదర్శులు గూడూరు గిరిబాబు, గోవిందరాజులు, ఈపూరి నాగరాజు, అయోధ్య శేషాచలపతి, ఉమాకాంత్‌రెడ్డి, బాబురావు, సంజీవయ్య, పవన్‌కుమార్, జయప్రకాష్ సింగ్, శివకోటి చంద్రశేఖర్, ఉపేంద్ర నాయక్ కరణం రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6,7,8 తేదిల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎన్నికల విధుల్లో పాల్గొంటు దరఖాస్తు చేసుకున్నవారందరికి పోస్టల్ బ్యాలెట్**
**- అత్యవసర సేవలు ఇతర విభాగాలకు చెందిన వారికి ప్రత్యేక ఫెసిటిటేషన్ సెంటర్లు**
**- జిల్లా కలెక్టరు, ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు**



**నంద్యాల, మే 5, ప్రభాతవార్తప్రతినిధిః** ఈనెల 6,7,8 తేదిల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే ట్రెనింగ్ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకునే ఫెసిలిటేషన్‌సెంటర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధుల్లోపాల్గొంటున్న ప్రిసైండింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు ధరఖాస్తుచేసుకున్న వారందరికి పోస్టల్ బ్యాలెట్‌సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 17,939 మంది పోస్టల్ బ్యాలెట్ల ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3,372, బనగానపల్లెలో 2,858, డోన్‌లో 1,970, నందికొట్కూరులో 2,224, నంద్యాలలో 4,800, శ్రీశైలంలో 2,715 మంది ఎన్నికల విధులు, అత్యవసర శాఖల ఉద్యోగులు ఉన్నారన్నారు. హోం ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఏవరైతే దరఖాస్తు చేసుకున్నారో సంబంధిత వ్యక్తులు శనివారం నిర్వహించిన హోం ఓటింగ్ ప్రక్రిలో పాల్గొన్న విషయం రాజకీయ పార్టీలు గమనించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎక్కడైతే ట్రెనింగ్ నిర్వహిస్తున్నారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్‌సెంటర్ ఏర్పాటుచేసినట్లు కలెక్టరు తెలిపారు. అత్యవసర సేవలు ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఎక్కడైతే పనిచేస్తు ఫారం 12డి ఇచ్చిన రిటర్నింగ్ అధికారి ప్రాంతంలోనే పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి డ్యూటి అర్డర్ ఉండి ఫాం-12డి ఇవ్వకపోతే ఈనెల 8వ తేదిన అయా ప్రాంతాలకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేసుకొని సౌకర్యం కల్పించామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లుః ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో వైపిపిఎం హైస్కూల్ జూనియర్ కళాశాలలో, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో గిరినాథ్ సెంటర్‌లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల, బనగానపల్లె నియోజకవర్గంలో గవర్నమెంటు జూనియర్ కళాశాల, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్, డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో జడీ ్రహెచ్ గర్ల్స్ హైస్కూల్, శ్రీశైలం అసెంబ్లీ నియోజవర్గంలో గవర్నమెంట్ బాలురు హైస్కూల్‌లలో ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించుకోవాలన్నారు. పాణ్యం, గడివేముల మండలాలకు సబంధించిన అక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మొదట ఎక్కడ శిక్షణ పొందారో ఎక్కడ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్‌బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టరు పేర్కొన్నారు.

# మేము వస్తే మీ వరిజినల్ భూమి పత్రాలు మీ వద్దనే-బిసి

**కోవెలకుంట్ల,మే5,ప్రభాతవార్త**



రాష్ట్రంలో మీరందరకూ అశీర్వదిస్తే మేము అదికారములోకి వస్తే మీ వరిజినల్ భూమి పత్రాలు మీ వద్దనే ఉంటాయని మాజీ యంయల్ఏ తెలుగు దేశం పార్టి బనగానపల్లె అభ్యర్థి బిసి జనార్దనరెడ్డి అన్నారు.కోవెలకుంట్ల మండలంలోని వివిద గ్రామాల్లో అయన పర్యటించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఒక్క చాన్సు పేరుతో రాష్ట్రాన్ని మొత్తం కొలంలగొట్టడమే కాకుండా చివరకు మీకు సంబందించిన భూమి పత్రాలు కూడా మీకు నకిలీ బుక్కులు అందిస్తున్నారని ఆరోపించారు. అందులో కూడా మీ పోటోకు బదలుగా జగన్ పోటో ప్రచురించి ఇస్తున్నారని చెప్పారు.వారు ఇచ్చే నకిలీ బుక్కు కనీసము తల గోకుకోవడానికి కూడా పనికి రాదని చెప్పారు. అలాగే మీ పొలాల్లో హద్దులకు జగన్ రీసర్వే అనే పేరుతో ఉంటాయని చెప్పారు. అంటే మీకు మీ భూములపై శాశ్వతముగా హక్కు ఉంటుందో లేదో మీరు తెలుసుకోవాలని చెప్పారు. అందువల్ల తెలుగు దేశం పార్టిని ఈ ఎన్నికల్లో గెలిపిస్తే వారు ఏర్పాటు చేసిన ల్యాండు టైటిల్‌ను రద్దు చేసిమీ భూములకు సంబందించిన వరుజునల్ ప త్రాలు మీ వద్దనే ఉండే విదముగా చేస్తామని చెప్పారు.అలాగే తెలుగు దేశం పార్టిని అదరిస్తే మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికి రూ 15000 ప్రక ఁరము తల్లికి వందముము పేరు ఇవ్వడము జరుగుతుందని చెప్పారుఅలాఇగే 18సంవతద్సరలు నిండిన ప్రతి మహిళకు నెల కు 1500ప్రకారము మీ బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ 20000 అందించడము జరుగుతుందని చెప్పారు. ఇంటి మహిళ జిల్లా వ్యాప్తంగా ఏ బస్సు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. అలాగే ఏడాదికి మూడు సిలెండర్లు అందించడం కూడా జరుగుతుందని మీ పిల్లలకు ఉద్యోగం వచ్చు వరకు నెలకు రూ3000నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో చిన్నకొపెర్ల బుచ్చన్న, సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెద్దకొపెర్ల సర్పంచు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.కలుగొట్ల ఖాలీ కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల దాదాపు 85శాతము మంది ప్రజలు తెలుగుదేశం పార్టి తీర్థము పుచ్చుకున్నారని బిసి చెప్పారు. గతంలో జరిగిన సర్పంచు ఎన్నికల్లో కూడీ అక్కడ నాగార్జునరెడ్డి నేతృత్వంలో సర్పంచు పదవి చేజిక్కించుకున్నామని చెప్పారు. ఇప్పుడు అయన సారథ్యంతో అక్కడి 85శాతము మంది తెలుగు దేశం పార్టిలో చేరినట్లు అయిందన్నారు. మొత్తం మీద నవాబుల కోటలో జెండాను పాతుతామనపి బిసి చెప్పారు.

# పోస్టల్ బ్యాలెట్లకు మరో అవకాశం

**- రాష్ట్ర ఎన్నికల అధికారి**



**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్తః** ఈనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 8వ తేది వరకు పొడిగిస్తు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఆయన రాష్ట్రంలోని పలు ఫెసిలిటేటర్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు చేశారు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వేలాది మంది బారులుగా నిలబడి పోస్టల్ బ్యాలెట్లు వేయడం గమనించారు. దీంతో ఆయన 8వ తేది వరకు తీసుకోవచ్చన్నారు. పోస్టల్ ఓటు రాని వారు ఆర్ఓలకు ఈనెల 8వ తేది వరకు ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 100 శాతం పోస్టల్ ఓట్లు వినియోగించుకోవాలని ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగికి ఓటు నిరాకరించరాదని ఆయన రాష్ట్ర ఎన్నికల అధికారులైన జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారీచేశారు. ప్రతి ఉద్యోగి పోస్టల్ ఓటు ద్వారా ఓటును వినియోగించుకొని ఓటు భవిష్యత్తును నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు.

# భయపెడితే భయపడే ప్రసక్తే లేదు..

**- వైసిపి నాయకులను,కార్యకర్తలను బెదిరిస్తే తీవ్రమైన పరిణామాలు**
**- విరుపాక్షి సోదరుడు శ్రీరాములు**



**హొళగుంద,మే 5,ప్రభాతవార్త :** భయపెడితే భయపడే ప్రసక్తే లేదని,వైసిపి నాయకులు,కార్యకర్తలను బెదిరిస్తే తీవ్రమైన పరిణామాలు తప్పవని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు శ్రీరాములు,మండల కన్వీనర్ షఫీవుల్లాలు అన్నారు. హొళగుందలోని స్థానిక తేరుబజార్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు పాల్పడితే పర్యవాసనం వేరుగా ఉంటుందని మీరు బెదిరిస్తే భయపడే వారు ఎవ్వరు లేరని అన్నారు. ఎన్నికల సమయంలో వైసిపి నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. చిప్పగిరి మండల కోఆప్షన్‌మెంబర్ సర్వర్ ఖాన్‌కు గుమ్మనూరు బసప్ప చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడడం సరైంది కాదన్నారు. ఇలా బెదిరింపులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. చిప్పగిరి మండల కోఆప్షన్‌మెంబర్ సర్వర్ ఖాన్ హొళగుంద గ్రామానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడం జరిగిందని కావున వైకాపా తరుపున హొళగుంద మండలంలో ప్రచారంలో పాల్గొంటారని తనను కానీ వైసిపిపార్టీకి చెందిన ఏ కార్యకర్తనైనా ఇంకోసారి బెదిరిస్తే ఈసారి మాటల్లో చెబుతున్నామని తర్వాత ఇంకోలా ఉంటుందన్నారు. గుమ్మనూరు సోదరులు వైకాపా పార్టీలో ఎమ్మెల్యే,మంత్రులుగా పదవులు అనుభవించి నేడు పార్టీకి తీరని ద్రోహం చేశారని కార్యకర్తలు మండిపడ్డారు. తల్లిలాంటి పార్టీకి అన్యాయం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యకర్తలు వైకాపా ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. విరుపాక్షి కార్యకర్తల కష్టాన్ని తన కష్టంగా భావిస్తారన్నారు. విరుపాక్షికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అదిచూసి ఓర్వలేక ఇలా భయభ్రాంతులకు గురి చేయడం రాజకీయ వ్యక్తులకు సరైంది కాదన్నారు. మంత్రి కోసం కోఆప్షన్‌మెంబర్ సర్వర్ ఖాన్ లక్షన్నర ఖర్చు పెట్టుకున్నారని ఇలాంటి వారిని బెదిరించడం ఎంతవరకు న్యాయమని సూటిగా ప్రశ్నించారు. వైసిపిలో విరుపాక్షి మీద అభిమానంతో తిరుగుతుంటే ఓర్వలేక కించపరిచే విధంగా దుర్భాషలాడడం సబబు కాదన్నారు. దీనిపై గుంతకల్ మైనార్టీలంతా ఏకమైన జయరాంను ఓడించి తన తండ్రికి గుణపాఠం నేర్పుతామన్నారు. ఇప్పటికైనా ఇలాంటివి మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహంతుల్లా,రామకృష్ణ,మార్లమడికి సర్పంచ్ తనయుడు రమేష్,రామాంజనేయులు,షేక్షావలి,హఫీజ్,దుర్గాప్రసాద్,కడిగె బసవ,సినిమా మల్లయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అన్నివిధాలుగా అండగా ఉంటాం

**- కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, బైరెడ్డి శబరి**



**బేతంచెర్ల, మే 5, ప్రభాతవార్తః** ఈరాష్ట్రంలో ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏవరు ఎన్ని చెప్పినా ముస్లింల పక్షపాతి తెలుగుదేశం పార్టీయేనని గతంలో కూడ ఎన్డియేతో కలిసి ఉన్నా ముస్లింలకు ఎలాంటి అనా ్యయం జరగకుండా పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీయే అన్నది గుర్తించాలని డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రా ష్ట్ర ముస్లీం మైనార్టీల అధ్యక్షులు మౌలాన ముస్తాఫా అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ అధ్యక్షతన ముస్లీం మైనార్టీల అత్మీయ సమ్మేళనం జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముస్లీం మైనార్టీలపై ఎలాంటి దాడులు జరగలేదని వైఎస్సా ర్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దాడులు పెరిగాయన్నారు. ఇక సంక్షేమ పథకాల విషయానికి వస్తే ముస్లీంల కోసం బిసిఈ అనే ప్రతే ్యక రిజర్వేషన్ అవకాశం కల్పించిన పార్టీ టిడిపియే అన్నారు. అలాగే రంజాన్ తోఫా, ముస్లీం పేద మహిళల వివాహం కోసం దుల్హన్ పథకం, ఇమాంలకు వేతనాలు, మసీదుల మరమ ్మత్తులకు నిధులు కేటాయించిన ఘనత టిడిపిదే అన్నారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్ళలో ఒకే ఒక ఘటన జరిగితే ఆ ఘటనలో నిందితుడికి ఉరిశిక్ష విధించాలని బాధితులు కోరుకుంటే ముఖ్యమంత్రి స్థాయిలో దానికి సిద్ధమన్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడని గుర్తించాలన్నారు. స్థానికంగా ముస్లీంలకు బుగ్గన చేసింది ఏమిలేదన్నారు. తమ హయాంలోనే ముస్లీం సోదరులకు అనేక రకాల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వారన్నారు. అన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికల్లో మీతో పాటు చుట్టుపక్కలున్నవారితో ఉమ్మడి అభ్యర్థులమైన తమకు సైకిల్ గుర్తుపై ఓటు వేయించి అఖండ మెజార్టీ కట్టబెట్టాలని వారు కోరారు. ఈసమే ్మళనంలో ముస్లిం నాయకులు జాకిరుల్లా బేగ్, టిడిపి మండల కనీ ్వనర్ యల్ల నాగయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయండి



**నంద్యాల, మే 5,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల కోసం నంద్యాలలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. అదివారం సాయంత్రం పట్టణ శివారుల్లో ఉన్న ఆర్‌జియం ఇంజనీరింగ్, కాలేజి శాంతిరామ్ మెడికల్ కాలేజి, శాంతిరాం ఫార్మసి కాలేజిల్లో సాదారణ ఎన్నికల కోసం ఏర్పాట్లు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా యస్‌పి రఘువీరారెడ్డితో కలిసి కలెక్టరు చెక్ చేశారు.ఈసందర్బముగా ఆయన మాట్లాడుతూ బారత ఎన్నికల సంఘం నిబందనల మేరకు కౌంటింగ్ స్ట్రాంగ్ రూంల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై సంబందిత అదికారులకు పలుసూచనలు చేశారు. పార్లమెంటు నియోక వర్గం పరిదిలో అరు సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ఏర్పాట్లపై చర్చించారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగు అనంతరము బ్యాలెట్ బాక్సు అను తీసుకుని వచ్చే వాహనాలకు అవసరమైన పార్కింగ్ ప్రదేశాలను అలాగే ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వచ్చే ప్రజాప్రతినిదుల వాహనాలకు కూడా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాట్ల టోబుల్స్ ఏర్పాటు రాజకీయ పార్టిల ఏజెంట్లు కూర్చునేందకు చుట్టూరా బారీ కేడింగ్ అభ్యర్థులు ఏజేంట్లు వచ్చి వెలేందుకు ప్రత్యేక దారి ఏర్పాట్లును ఎన్నికల కమీషన్ సూచించిన నిబందనల మేరకు ప్రణాళిక సిద్ధం చేఉకోవాలని అర్‌అండ్‌బి అదికారులను కలెక్టరు అదేశించారు. చేపట్టిన ఏర్పాట్లల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా యస్‌పి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం ల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు తో నిరంతరము నిఘా ఉంటుందనరి చెప్పారు.

# ఆత్మకూరులో పోటేత్తిన జన ప్రభంజనం..!


**ఆత్మకూరు మే 5 ప్రభాతవార్త**



శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాజీ న్యాయశాఖ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డిలు పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల టర్నింగ్ నుంచి పెద్ద బజార్, ఎస్పీజి పాలెం, ఎబిఎం పాలెం, గాంధీ పార్కు, తోటగేరీ, తిక్క స్వామి దర్గా పాత బస్టాండ్ మీదుగా ప్రచారాన్ని కొనసాగించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనపై గర్జించి, సమరానికి శంఖం పూరించి టిడిపి ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధిని తాను చేసినట్లు వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు, అని అన్నారు పట్టణంలో ఇంటింటికీ త్రాగునీరు, అర్హులైన ప్రతి కుటుంబానికి 2. సెంట్ల స్థలం ఇస్తామని హామీ, ఇచ్చారు సూపర్ సిక్స్, ప్రజా మ్యానిఫెస్టోలోని పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు, పరుస్తాయని వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్ అద్దులాపురం భాష కంచర్ల గోవిందరెడ్డి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి నాగూర్ ఖాన్ నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు కలిముల ఎస్పీజీ పాలెం ఏబీమ్ పాలెం టిడిపి నాయకులు మురహరి సురేష్ కర్ణాకర్ సగినాల రత్నమ్మ సరోజమ్మ రాబిన్సన్ రాజు మాల మహానాడు నాయకులు మల్లె ఎలీషా జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వంద శాతం వెబ్ కాస్టింగ్ ..!

**: అన్ని పోలింగ్ కేంద్రాలలో వీడియో కెమెరాలతో చిత్రీకరణ**
**: ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు ప్రత్యేక చర్యలు**
**- జిల్లా ఎన్నికల అధికారిజ్రిల్లా కలెక్టర్ డా.జి.సృజన**




**కర్నూలు, మే 05, ప్రభాతవార్త :** జిల్లాలోని మొత్తం 8 నియోజకవర్గాల్లోని అన్ని (2204) పోలింగ్ స్టేషన్‌లలో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం వెలుపలి దృశ్యాలను వీక్షించడానికి ఇంకొక కెమెరాను మొత్తం 2 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 2204 పోలింగ్ స్టేషన్లలో 4408 కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. గతంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో మాత్రమే కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగేదని, అయితే ఈసారి జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా,ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు వీలుగా అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు కెమెరాలను పంపామని, పోలింగ్ కేంద్రాల్లో కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు..మే 8వ తేదిలోపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నప్పుడు ఏదైనా సాంకేతిక సమస్యలు వస్తే వాటిని పరిష్కరించేందుకు టెక్నికల్ టీమ్‌తో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం చేస్తున్నామన్నారు..పోలింగ్ కు రెండు రోజుల ముందు మే 11వ తేది, 12వ తేదిలలో డ్రై రన్ నిర్వహించి పోలింగ్ రోజున ఎలాంటి అంతరాయం జరుగకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు.. పోలింగ్ రోజున ఉ.5.గం.ల ముందు నుండి సాయంత్రం పోలింగ్ ముగిసి ఈవీఎంలు సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ కి తరలించేంతవరకు వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఆన్ లోనే ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.. పోలింగ్ రోజున అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, సీఈవో కార్యాలయం, కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.